పత్రికాప్రకటన కాకినాడ, 25.4.2019

2025 నాటికి మలేరియా ఉనికిని సమూలంగా రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ కృతనిశ్చయం చేపట్టాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా పిలువు నిచ్చారు.

గురువారం ప్రపంచ మలేరియా నివారణ దినం పురస్కరించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉదయం కలెక్టరేట్ నుండి డియంహెచ్ఓ కార్యాలయం వరకూ పుర వీధులలో మలేరియా నిర్మూలన నినాదాలతో భారీ జన జాగృతి ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా జెండా ఊపి ప్రారంభించి, ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళిని అధికంగా పీడిస్తున్న రుగ్మతల్లో ఒకటైన మలేరియాను నిర్మూలన లక్ష్యంగా ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో ఏప్రియల్ 25వ తేదీని ప్రపంచ మలేరియా నివారణ దినంగా పాటించి, ప్రజలను ఈ దిశగా చైతన్య పరచడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం ప్రపంచ మలేరియా దినం కార్యక్రమాలను మలేరియా అంతం - నాతో ఆరంభం (Zero Malaria start with me) నినాదంతో ముమ్మరంగా చేపట్టారన్నారు. దేశంలో మలేరియా వ్యాధి ఉనికిని 2025 నాటికి సమూలంగా నిర్మించాలని లక్ష్యం చేపట్టడం జరిగిందని, ఇందుకు ప్రభుత్వం చేపట్టిన కృషికి, ప్రజలందరూ సహకారం, తోడ్పాటు అందించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. జిల్లాలో మలేరియా నిర్మూలనకు చేపట్టిన చర్యలు సత్ఫలితాలను అందిస్తున్నాయని, గడచిన నాలుగేళ్ల కాలంలో జిల్లాలో మలేరియా పాజిటీవ్ కేసులు గణనీయంగా తగ్గుముఖం పట్టాయన్నారు. జిల్లాలో 2015లో 5,995 మలేరియా పాజిటీవ్ కేసులు నమోదు కాగా, 2018లో కేవలం 1856 కేసులు మాత్రమే నమోదైయ్యాయన్నారు. ఈ సంవత్సరం ఇప్పటి వరకూ 182 కేసులు నమోదు కాగా, మలేరియా నివారణ లక్ష్యంగా ఏజెన్సీ ప్రాంతంలోని అన్ని గ్రామాల్లో తొలి విడత దోమల నాశక స్ప్రేయింగ్ కార్యక్రమాలు ప్రస్తుతం ముమ్మరంగా జరుతున్నాయన్నారు. గిరిజన ఆవాసాల్లోని కుటుంబాలకు 2017లో దోమల నాశక మందు పూసిన దోమ తెరలు పంపిణీ చేశామని, ఇవి మూడు సంవత్సరాల పాటు ప్రభావవంతంగా పనిచేస్తాయన్నారు. అలాగే మెట్ట, డెల్టా ప్రాంతాలలో కూడా అన్ని పిహెచ్సిల పరిధిలో దోమల నివారణా కార్యక్రమాలు, రక్తనమూనాల పరీక్షలు విరివిగా చేపట్టామని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్-2 సిహెచ్.సత్తిబాబు, కాకినాడ మున్సిపల్ కమీషనర్ కె.రమేష్, డిఎంహెచ్ఓ రమేష్ కిషోర్, అడిషనల్ డియంహెచ్ఓలు టి.ఎస్.ఆర్.మూర్తి, యం.పవన్‌కుమార్, డిటిసిఓ ప్రసన్న కుమార్, డిఐఓ మల్లిక్, డిపియంయు కేశవప్రసాద్, డిప్యూటీ డియంహెచ్ఓ,అమలాపురం పుష్కరరావు, ఎయంఓ వి.కామేశ్వరరావు, ఐసిడిఎస్ పిడి సుఖజీవనబాబు తదితరులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)